# మరో తాబేలు-కుందేలు

అనగనగా ఓ ఊరు. ఆ ఊళ్ళో ఓ బడి. ఆ బడిలో నేను చేరిన సంవత్సరమే నిత్యం ఉరఫ్ నిత్యానంద్ చేరాడు. గిల్లికజ్జాలతో మొదలైన మా సహవాసం స్నేహంగా రూపుదిద్దుకోవడానికి ఎన్నో రోజులు పట్టలేదు. అలా మొదలైన మా స్నేహం ఇంకా కొనసాగుతోంది.

నిత్యం చాలా చురుకైన వాడు, దూకుడు గాడు, డిబేటింగులో వ్యాసరచనలో అతనిదే పై చేయి. అలాగే ఆటల్లోనూ అతనికంటే ఎక్కువ మార్కులు వచ్చేవి.

మంచి ఉద్యోగానికి సోపానం డిగ్రీలో మంచి ర్యాంకు అనే సిద్ధాంతం జీర్ణించుకోవడంవల్ల నా ధ్యాస చదువుపైనే ఉండేది. నేను నిత్యంతో తప్ప వేరే వాళ్ళతో కలిసేవాణ్ణి కాదు. నిత్య మాత్రం అందరితో కలుపుగోలుగా ఉంటూ చదువేతర కార్యకలపాల్లో చురుకైన పాత్ర పోషించేవాడు.

కాలేజీ ఎన్నికల్లో సాహితీ, సాహిత్య సెక్రటరీగా ఏకగ్రీవంగా నెగ్గేవాడు. ఓ సంవత్సరం జనరల్ సెక్రటరీగా కూడా ఎంపికయ్యాడు. మంచి కార్యక్రమాలు నిర్వహించి అందరి మన్ననలను అందుకున్నాడు. పరీక్షలకు కొన్ని రోజులు ముందు చదువుపై దృష్టి సారించి ఏదో గట్టెక్కేవాడు.

మా డిగ్రీ ఫలితాలు వచ్చిన రోజు నాకు బాగా జ్ఞాపకం. స్వీటు డబ్బా తీసుకుని నిత్యం, మా ఇంటికి వచ్చాడు. ''హార్థిక అభినందనలురా సత్యం! నేను నీ క్లాసుమేటైనందుకు చాలా గర్విస్తున్నాను. నువ్వు మన కాలేజీకి ఫస్ట్ వచ్చి, జిల్లాలో కూడా మంచి ర్యాంకు సంపాదించి మన కాలేజీ పేరు నిలబెట్టావు. సాయంత్రం కాలేజీలో నీ అభినందన సభ ఏర్పాటు చేశాము. తప్పక రావాలి''

''నిత్యం! నీకే క్లాసు వచ్చిందేమిటి? దానికేనా ఈ స్వీటు?'' మా నాన్న నిత్యాన్ని పలకరించారు.

''నాదేముంది బాబాయ్? జనతా క్లాసుగాణ్ణి. మన సత్యం కాలేజి ఫస్టు వచ్చిందానికి అభినందనగా ఈ స్వీటు. సాయంత్రం సన్మాన సభకి మీరూ రండి. ఇక వుంటాను. సభ ఏర్పాట్లు చూడాలి''

ఆనాటి సభలో నా స్పందన నాకిప్పటికీ జ్ఞాపకం.

''సభకు నమస్కారం, నేను మొదటి తరగతిలో ఓ పాఠం చదివాను. కుందేలు-తాబేలు పరుగు పందెం కథ. అలా చదివి వదిలేయక దాన్ని నా హృదయంలో పదిలపరచుకున్నాను. 'నిలకడ, నిదానం ఎప్పుడూ గెలుస్తాయి' నా మనసులో నాటుకుపోయిన శిలాశాసనం. నన్నంతా 'తాపీమేస్త్రి' అంటారు. అయినా నేను ఖాతరు చేయను. నా గమ్యం నిర్ధారించుకున్నాను. నా చదువుకి ప్రణాళిక వేసుకున్నాను. ఆ దిశగా అడుగులు వేశను. విజయం వరించింది.

ప్రభుత్వ సంస్థలో ఉద్యోగం సంపాదించాలనే నా గమ్యానికి నేను చేరువలో ఉన్నానని చెప్పడానికి సంతోషిస్తున్నాను. ఓ పెద్ద ప్రభుత్వ బ్యాంకులో ఎంపికయ్యాను. డిగ్రీ ఫలితాలొచ్చాయి కాబట్టి ఓ వారం రోజుల్లో ఉద్యోగంలో చేరతాను. చప్పట్లు మార మోగాయి. నా సోదర విద్యార్థులకు నేను చెప్పేదొక్కటే, గమ్యం నిర్ధారించుకోండి. దాన్ని చేరడానికి గట్టి కృషి చేయండి. విజయం మీ పరమౌతుంది'' కరతాళ ధ్వనులతో అందరూ తమ హర్షం వెలిబుచ్చారు.

''రావోయ్ సత్యప్రసాదూ రా! మొత్తమీద మన ఊరు పేరు నిలబెట్టావు. నీ జీవితంలో ఇలాగే విజయాలు సాధించు'' మర్నాడు నిత్యం వాళ్ళింటికి వెళ్ళిన నాకు, వాళ్ళమ్మగారు స్వాగతం పలికారు.

''ధన్యవాదాలమ్మగారూ! నిత్యం ఉన్నాడా?''

''తన గదిలో ఉన్నాడు పద, నేను టిఫినూ, టీ తీసుకొస్తాను''

''అరె! వాట సర్‌ప్రైజ్! ఈరోజు నా గది పావనమైంది'' నిత్యం స్పందన.

''నాకు, నేననుకున్న ఉద్యోగం వచ్చింది. నీ సంగతేంటి?''

''ఏముందీ? నా మార్కులకు నీలా గవర్నమెంట్ జాబ్ రాదుగానీ, ఏదో ప్రైవేట్ ఉద్యోగం చూసుకుంటాను. నువ్వు 'అందని ద్రాక్షపుల్లన' అన్నా సరేగానీ నాకు ప్రభుత్వోద్యోగం అంటేనే ఎలర్జీ. అది బతకడానికి పని కొస్తుందేమోగాని జీవించడానికి కాదు. అడ్డదార్లు తొక్కితే తప్ప మన అవసరాలు తీర్చుకోలేము. సాకర్యాలు అమర్చుకోలేము. మన ఆశాలు నెరవేర్చుకోలేము. పది నుండి ఆరు ఉద్యోగంలో నేను ఇమడలేను, భుక్తికి

అంబల్ల జనార్ధన్

మార్గమొక్కటే నా గమ్యం కాదు. జీవితంలో ఏదో సాధిం చాలి. మనతోపాటు నలుగురికుపయోగపడే పని చేయాలి. బతుకుతెరువుకు, ముందో ఉద్యోగంలో చేరి ఆ తర్వాత ఆలోచిస్తాను'' నిత్యం కళ్ళల్లో మెరుపు. ఏదో సాధించాలనే దృఢనిశ్చయం.

నాకు తాబేలు-కుందేలు కథ మళ్ళీ జ్ఞప్తికి వచ్చింది. నిత్యంలో ఉందేలు కనిపించింది. అతనిది ఆచరణ సాధ్యంకాని ఆశయమనిపించింది. పైకి మాత్రం ''విష్ యూ ఆల్ ది బెస్ట్'' చెప్పి వీడ్కోలు తీసుకున్నాను.

నేను బ్యాంకులో చేరాను. బ్యాంకు పరీక్షలు పాసై ఆఫీసరయ్యాను. ఆ తర్వాత పూజతో పెళ్ళి, పెళ్ళికి నిత్యం రాలేదు, కాని బెంగుళూరు నుండి కొరియర్ ద్వారా బహుమతి పంపాడు. అక్కడ ఓ ప్రైవేట్ కంపెనీలో చేస్తున్నానని రాశాడు. మా దంపతులను బెంగుళూరు ఆహ్వానించాడు. నాకు మన రాష్ట్రంలోనే సుఖం. హనిమూన్‌కి అరకు వెళ్ళాం. ఆనందించాం.

❖ ❖ ❖

బ్యాంకు ఆఫీసరుగా ఎంతో బాధ్యత, ప్రతిమూడు సంవత్సరాలకు బదిలీలు. మేనేజరుగా ప్రమోషనొచ్చింది. మహబూబ్‌నగర్ జిల్లాలోని గద్వాలలో పోస్టింగిచ్చారు. వెనుకబడ్డ జిల్లాలోని వెనుకబడ్డ ప్రాంతంలో పనిచేయడం ఛాలెంజ్‌గా తీసుకున్నాను. అక్కడి ప్రజలకు, ముఖ్యంగా చేనేత కార్మికుల కొరకు ప్రత్యేక పథకం రూపొందించి మా డివిజనల్ మేనేజరు అనుమతితో వాటిని అమలుపర్చాను. నలుగురు నన్ను తలచుకోసాగారు.

ప్రజాదరణ లభించింది. నా ఛాతీ పొంగింది. ఇంకా ఉత్సాహంగా పనిచేశాను. టార్గెట్లను అధిగమించాను. ఫలితంగా మరో ప్రమోషను. ఈసారి ఉత్తరప్రదేశ్‌లో పోస్టింగిచ్చారు. ఒకటేమో దూరం, ఆ తర్వాత అక్కడి గూండారాజ్ గురించి విన్న సంగతులు, నా కాళ్ళకు బంధం వేశాయి. పరుగెత్తి పాలుతాగేకన్నా ఉన్న ఊళ్ళో మంచినీళ్ళతో సరిపుచ్చుకున్నాను. ప్రమోషను తృణీకరించి మన రాష్ట్రంలోనే ఉండిపోయాను.

❖ ❖ ❖

నేను శ్రీకాకుళం బ్రాంచిలో ఉన్నప్పుడు ఓ శుభలేఖ వచ్చింది. చూస్తే, అది నిత్యం పెళ్ళి పత్రిక! అప్పటికి మా పెద్దబ్బాయికి పదిసంవత్సరాలు! పెళ్ళి ఇండోర్‌లో. నిత్యంను కలిసి పది సంవత్సరాల పైనే అయింది. అతను ప్రతి ఉగాదికి క్రమం తప్పకుండా శుభాకాంక్షలు పంపుతుండేవాడు. ప్రతిసారి ఓ కొత్త చోటునుండి పోస్ట్ చేసేవాడు. 'అతని జీవితంలో పరుగే తప్ప నిలకడ లేదు గదా!' అని నవ్వుకునే వాణ్ణి. ఇప్పుడు పెళ్ళి చేసుకుంటున్నాడు కాబట్టి స్థిరపడతాడని ఆశ!

''అన్నయ్యగారి పెళ్ళికి వెళ్దామండీ'' మా ఆవిడ

## మహాత్మా మన్నించు

అర్ధరాత్రి ఆడది
నిర్భయంగా నడచిన రోజు
నిజమైన స్వాతంత్ర్యమట
అయ్యో పిచ్చి బాపూజీ
అర్ధరాత్రి కాదు
అపరాహ్నం ఆడది
కాలేజీకి వెళ్ళాలన్నా
కార్యాలయానికి పోవాలన్నా
రోడ్డు ఎక్కితేచాలు
ఎన్ని విషపుచూపులో
ఎన్ని కర్కశచేతులో
ఎన్ని మృగచేష్టలో
వయసుతో పనిలేదు
ఆడతనం అంటే
ఎంత చిన్నచూపు
కన్నుపడితేచాలు
కడతేరవలసిందేనా
దృష్టిపడితేచాలు
మసికావలసిందేనా
స్వాతంత్ర్యం వచ్చి
దశాబ్దాలు గడిచినా
మృగాల భక్షణతో
ఆడతనానికి రక్షణలేదు
మహాత్మా మన్నించు
శాంతిలేని స్వాతంత్ర్యం ఎందుకు
సద్భావనలేని స్వరాజ్యం ఎందుకు

బద్ది నాగేశ్వరరావు

మారాం. రెండుమూడు సార్లే కలిసింది కాని నిత్యం అంటే మమకారం పంచుకుంది. నిత్యం మాటల గారడీ అది!

నాకు ఎల్.టి.సి కూడా డ్యూ ఉంది. పిల్లల స్కూలు సెలవులు కలసివచ్చాయి. ఇండోర్‌తోపాటు మధ్యప్రదేశ్ లోని చుట్టప్రక్కల ప్రాంతాలు చుట్టిరావచ్చు. పది రోజులు సెలవుపెట్టి, అన్ని రిజర్వేషన్లు చేసుకుని పెళ్ళికి బయలుదేరాము. మమ్మల్ని చూసిన నిత్యం కళ్ళల్లో ఆశ్చర్యానందం! నేనొస్తానని ఊహించనట్టున్నాడు. మాకు ప్రత్యేక బస ఏర్పాటు చేశాడు. మారాక నిత్యం తల్లిని చాలా ఆనందపర్చింది. అంతలేటు వయసులో నైనా నిత్యం పెళ్ళికి ఒప్పుకున్నందుకుసంతోషపడింది. నిత్యం జీవిత విశేషాలు క్లుప్తంగా చెప్పింది.

"వధువు వాళ్ళది విజయనగరం జిల్లా. కాని దాదాపు మూడు దశాబ్దాలుగా వారుఇండోర్‌లోనే ఉంటున్నారు. నిత్యం అక్కడి ఓ ఎగుమతి-దిగుమతి కంపెనీలో భాగ స్వామిగా ఉన్నాడు. ఆ కంపెనీలోనే వధువు 'తార' పరి చయమైంది. భాషలు కలవడంతో మనసులు కూడా కలిసాయి. కులాలు వేరైనా అవి పెళ్ళికి అడ్డంకి కాలేదు.

## జీవితం

జీవితమనేది ఒక సవాలు, ఎదుర్కో!
జీవితమనేది ఒక ఆట, ఆడుకో!
జీవితమనేది ఒక కల, తెలుసుకో!
జీవితం ప్రేమమయం అనుభవించు ఆనందించు

## వంక

నక్షత్రాలన్నింటిని
మాలగా అల్లి నీకై నిరీక్షిస్తుంటే
అమావాస్య అని తప్పించుకుంటావా
చంద్రుడా!

## తేడా

ఆడది ఆకలై అమ్ముడైతే
వెలయాలు
మగాడు ఆశకు అమ్ముడైతే
పెళ్ళికొడుకు

వై.కె.మూర్తి

ముప్పైయేళ్ళ తార, ముప్పైరేళ్ళ నిత్యానికి సరిజోడి అనిపించింది.

బెంగుళూరు, ఢిల్లీ, కలకత్తా, భువనేశ్వర్, భోపాల్, ఇండోర్ ఇవీ నిత్యం పొట్టచేతపట్టుకుని తిరిగిన ప్రదేశాలు. ఇక్కడైనా నిలకడగా ఉంటాడోలేడో వేచి చూడాల్సిందే" నిత్యం వాళ్ళమ్మగారు ముగించారు.

"చూశారా? మా అన్నయ్య ఎన్ని ఊళ్ళ నీళ్ళు తాగారో? అందుకే ఆయనలో ఆత్మవిశ్వాసం, చురుకు దనం. మీరూ ఉన్నారు ఎందుకూ? మన రాష్ట్రాన్ని పట్టు కుని వేళ్ళాడడానికి తప్ప. ప్రమోషనుపై పరాయి రాష్ట్రం శెళ్ళుంటే ఈ పాటికి మరో రెండు మెట్లు ఎక్కేవారు. దాంతో మన హోదా కూడా పెరిగేది. విమానాల్లో తిరిగే వాళ్ళం"

నా మనసులో 'తాబేలు' మెదిలింది. చిరునవ్వే నా సమాధానం. పూజ ఉడుక్కుంది.

నిత్యం పెళ్ళి ఘనంగా జరిగింది. మధ్య ప్రదేశ్ చుట్టి మేము మా గూటికి క్షేమంగా తిరిగివచ్చాము.

మా అమ్మాయి పెళ్ళి కుదిరింది. పెళ్ళికి నిత్యం కుటుంబంతో సహా వచ్చాడు. వాళ్ళమ్మ నిత్యం గురించి మరిన్ని విశేషాలు చెప్పింది. నిత్యం అప్పుడు ముంబయిలో ఉన్నాడు. సొంతంగా గార్మెంట్ ఫ్యాక్టరీ పెట్టాడు. అమ్మాయి పుట్టగానే కుటుంబ నియంత్రణ ఆపరేషను చేయించుకున్నాడు. కనీసం ఇద్దరు పిల్లలు, వారు ఆడైనా, మగైనా లేకపోతే ఎలా? అని పాపం ఆమె తెగ బాధపడ్డారు. నిత్యాన్ని నిలదీస్తే చిరునవ్వే అతని సమాధానం.

❖ ❖ ❖

ఇంకొంతకాలం గడిచింది. నేను పదవీ విరమణ చేసి భాగ్యనగరంలో స్థిరపడ్డాను. అబ్బాయి అక్కడే ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ప్రోగ్రామర్‌గా చేస్తున్నాడు. డాక్టరు చదివిన మా అమ్మాయి తన ఇంజనీయరు భర్తతో అమెరికాలో కాపురం చేస్తోంది. పెన్షను బ్యాంక వడ్డీ, ఇళ్ళ అద్దె, జీవితం సాఫీగా గడుస్తోంది. సిటీ సెంట్రల్ లైబ్రరీ, త్యాగరాయ గానసభ, రవీంద్రభారి మొదలగుచోట్ల జరిగే సాహితీ సమావేశాలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు హాజరయ్యే వెసులుబాటు కల్గుతోంది. శిథిలమైపోయిన నా అభిరుచులకు ప్రాణం వచ్చింది.

ఆ మధ్యలో నిత్యం నుండి ఆహ్వానం. ముంబయికి వందకిలోమీటర్ల దూరంలో తను స్థాపించిన వృద్ధాశ్రమా నికి రమ్మని మరీ మరీ కోరాడు. పూజ ఎగిరి గంతేసింది. (ఆ వయసులో గంతులెలా వేసిందబ్బా? అని ఆశ్చర్యం

వద్దు. అది నిజం) ఆ నెపంతో ముంబయి లోని తన నేస్తంతో ఓ వారం రోజులు గడపొచ్చని సంబరపడింది. సెలవుల ప్రసక్తి లేకపోవడంతో కాదనేందుకు కారణం దొరకలేదు. నాకూ నిత్యంతో కొన్ని రోజులు గపాలని ఉంది. పూజ, నేను ముంబయి బయలుదేరాము.

నిత్యం వాళ్ళ కంపెనీ గెస్టు హౌస్‌లో మా బస ఏర్పాటయింది. పోవై నుంఇ ముంబయి దర్శనానికి వీలుగా ఓ కారు కూడా ఏర్పాటు చేశాడు నిత్యం. ముంబయిని సావకాశంగా చూసే అవకాశం కలిగింది. ముంబయి గురించి విన్న కొన్ని అపోహలు తొలిగిపోయాయి. పూజ, వాళ్ళ నేస్తం ఇంట్లో రెండు రోజులున్నది.

నేను నిత్యం కంపెనీని దగ్గరగా చూశాను. ఆ వ్యవహారాలు చూసి, విని, అవాక్కయ్యాను. అతని గార్మెంట్ ఫ్యాక్టరీ అమ్మకాలు సాలుకు అయిదువందల కోట్ల రూపాయలు. నికర లాభం వందకోట్లు! వారి ఉత్పత్తులు ప్రపంచం నలుమూలలా ఎగుమతి చేయబడతాయి. రెడీమేడ్ దుస్తుల ప్రముఖ బ్రాండ్‌లన్నీ వాళ్ళ ఫ్యాక్టరీలో తయారౌతాయి. కంపెనీ వ్యవహారాలు ఓ కొలిక్కి తెచ్చి పగ్గాలు తన అమ్మాయి, అల్లుడికి ఇచ్చాడు.

తన ఆశయాలకు తగ్గట్టుగా వృద్ధాశ్రమం నెలకొల్పాడు నిత్యం. నాసిక్ హైవేలే షాపూర్ దగ్గర, పది ఎకరాల విస్తీర్ణంలో, అనిన ఆధునిక వసతులతో యాభై పోర్షన్లు కట్టాడు. భవిష్యత్తులో ఇంకొన్ని పోర్షన్లు కటేటదుకు స్థలం ఉంది. లైబ్రరీ, ధ్యాన యోగా కేంద్రం, ఆటల హాలు, పార్కు, స్విమ్మింగ్ పూల్, అలా అది ఓ రిసార్టును తలపించింది. నిత్యం అభిరుచిని మెచ్చుకుకోకుండా ఉండలేకపోయాను.

"నిత్యం నీకు నా జోహార్లు. పొట్టచేతపట్టుకుని దేశ దిమ్మరిలా తిరుగుతున్నావనుకున్నాను, కాని ఇంత ఎత్తుకు ఎదిగావనుకోలేదు. జీవితాన్ని ప్రణాళికాబద్ధంగా మలచుకున్నాని ఇన్ని రోజులూ విర్రవీగాను. నీ ముందు నేనెందులోనూ తూగనని ఒప్పుకుంటున్నాను. నేను నా కుటుంబం పరిధిని ఇంతదాకా దాటని నేను, నిన్ను స్ఫూర్తిగా తీసుకుని కుటుంబం అవలకూడా ఆలోచించాలనుకుంటున్నాను.

నీ దగ్గర కొన్నాళ్ళుండి, ఆ మెళకువలను ఒంట బట్టించుకుని, మనరాష్ట్రంలో వృద్ధాశ్రమమో, అనాధాశ్రమమో నెలకొల్పాలనే ప్రేరణ కలిగింది. నీకు మరొక్కసారి హార్థిక అభినందనలు" నా హృదయంలోంచి వచ్చిన మాటలను నిత్యం ముందుంచాను.

"అది నీ అభిమానమే కాని ఇందులో నేను పెద్దగా చేసిందేమీ లేదు. నేను పొట్టకూటికై ఊళ్ళు తిరగలేదు. ఆయా ప్రదేశాలు, నా జీవనయానంలో చేసిన మజిలీలు, అక్కడి నా అనుభవసారమే నా ఈ ప్రస్థానానికి నాంది. నా ఆశయాలకనుగుణంగా పరిస్థితులు కలిసి వచ్చాయి. ఏదో నాకు తోచిందీ చేతనైందీ చేయడానికి ప్రయత్నిస్తున్నాను. నీవు కూడా నా దారిలోనడుస్తానంటే అంతకంటే సంతోషమేముంటుంది?" నిత్యం మాటల్లో నిజాయితీ, మొహంలో అదే చిరునవ్వు!

మా ఈ కథలో కుందేలుదే గెలుపు. దానికి నాకే మాత్రం చింతలేదు. ■

## ఊహాగానం...!!

మబ్బుల్లో జాబిల్లి
దోబూచులాడే వేళ...!
చల్లని మంచు తుంపరలు
మేనుపై చిరుజల్లులై చిందినవేళ...!
మదిలో మరులుగొలిపే చిలిపి ఊహలు
అలలైజాలువారిన వేళ...!
సిగ్గుమొగ్గలు బుగ్గలపై
వెల్లివిరిసిన వేళ...!
మువ్వల రవళుల సవ్వడులు
గలగలమని నర్తించినవేళ...!
సాగరతీరాన ప్రవాహ హోయలు
అంబరాన్ని చుంబించిన వేళ...!
ప్రేయసీ ప్రియుల ప్రణయ పరిష్వంగం
రసమయ శృంగార తరంగ కేళీ వినోదం...!
ఏడడుగుల వివాహబంధం... అది
ఎన్నెన్నో జన్మల అనుబంధం...!
పెద్దల అనుగ్రహం, ఆశీర్వచనం...
మన సంప్రదాయానికి అదొక నిర్వచనం...!
భార్యా భర్తల అనురాగ బంధం అనిర్వచనీయం...
కళ్యాణ ప్రాంగణాన ప్రతిధ్వనించే సామవేదగానం...!
వివాహ వేడుకలు అతిథులకు నయనానందకరం...
ఆ మధురక్షణాలు కడు రమణీయం...
చిరస్మరణీయం...!!

తంగెళ్ళ పాండురంగశర్మ